బుధవారం
02 ఏప్రిల్
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 124

TELTEL/2021/81079
ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్
హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



# ప్రజలే ముందు.. తరవాతే మిగతా పనులు

- అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ
- తెలంగాణ కంటే ఏపిలో పెన్షన్లు ఎక్కువ
- గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న
- పదిలక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చిపడింది
- కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు

**బాపట్ల,ఏప్రిల్ 01 అక్షరవిజేత :** ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో వివరాలు 2లో



# నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

- బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్
- ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 01 అక్షరవిజేత :** నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు బుధవారంనాడు పార్లమెంటు- ముందుకు రాబోతున్న తరుణంలో.. బిజెపి తన ఎంపిలకు విప్ జారీచేసింది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఉభయ సభల ఆమోదం వివరాలు 2లో

## స్థానిక సంస్థల ప్రతినిధులతో
# నేడు జగన్ భేటీ

- రాజకీయంగా గట్టిగా నిలబడ్డ వారికి అభినందన



**అమరావతి,ఏప్రిల్ 01 అక్షరవిజేత :** ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీలు, ఎంపీపీలు, మున్సిపల్ కార్పొరేషన్లు.. ఇలా పలు చోట్ల అవిశ్వాస తీర్మానాలు పెట్టడం.. అందులో మెజార్టీ సాధించిన వారు విజయం సాధించారు.. అయితే, కూటమి ప్రభుత్వం కేసులు, వేధింపులు, ప్రలోభాలతో కొన్నింటిని కైవసం చేసుకుందని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు.. అయితే, అధికార కూటమి పార్టీల వేధింపులను తట్టుకుని నిలబడిన ప్రజా ప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం కాబోతున్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో.. వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జగన్ ప్రత్యేకంగా భేటీకాబోతున్నారు.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ తరపున గట్టిగా నిలబడిన ప్రజా ప్రతినిధులను అభినందించనున్నారు వివరాలు 2లో


వివరాలు 2లో

## గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో
# అగ్ని ప్రమాదం

- భారీగా చెలరేగిన మంటలు.... అలముకున్న పొగ - 17 మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

## ఏటిఎం కార్డు సైజులో
# రేషన్ కార్డు

- కెవైసీ ప్రక్రియ ముగిసాక కొత్త కార్డులు జారీ
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



**అమరావతి, అక్షరవిజేత :** ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ పక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా వివరాలు 2లో

# కక్షపూరిత కేసులకు భయపడేది లేదు

**మా కుటుంబంపై కక్షతో వరుస కేసులు అయినా జగన్ వెంటే నడుస్తామన్న పేర్ని నాని**



**మచిలీపట్నం, అక్షరవిజేత :** తమపై ఎన్ని కక్షపూరిత కేసులు పెట్టినా భయపడేది లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో సివిల్ స్లపై శాఖలో ఎన్నడూ లేని విధంగా తమపై క్రిమినల్ కేసులు పెడుతున్నారంటూ వివరాలు 2లో

## మయన్మార్‌లో కొనసాగుతున్న
# సహాయక చర్యలు

- 2,719 మంది మృత్యువాత.. 441 మంది గల్లంతు



**న్యూఢిల్లీ, అక్షరవిజేత :** మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవి ంచిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మ రంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్ది మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవారం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, వివరాలు 2లో

# వైద్యం వ్యాపారంగా మారింది

## - దాని పవిత్రతను కొనసాగించాలి: ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్



**విజయవాడ, అక్షరవిజేత :** గతంలో పోలిస్తే.. ఇప్పుడు వైద్యం వ్యాపా రంగా మారిందని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.. విజయ వాడలో జరిగిన ఏపీ మెడికల్ కౌన్సిల్ లో నామినేటెడ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్య క్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆరుగురు సభ్యులను నామినేటెడ్ పోస్టుల్లో ఎన్నుకున్నాం.. వారందరికీ అభినందనలు తెలియ జేస్తున్నాను... మంచి అనుభవం కలిగిన డాక్టర్లను ప్రభుత్వం ఎన్నుకుం దన్నారు.. తరతరాలుగా వైద్యుల్ని దేవుడు పోల్చేవారు.. ఇదివరకు పోలిస్తే ఇప్పుడు వైద్యం వ్యాపా రంగా మారిందన్న ఆయన.. డాక్టర్లు రోగులను మానవత దృష్టితో చూడాలని సూచించారు.. వైద్యవృత్తి విలువలు పల్చబ డ్డాయి.. అవసరం లేకుండానే ఎక్సరేలు, సిటీ-స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్ లు తీస్తున్నారు.. అలాగే నార్మల్ డెలివరీ చేయడం మానేశారు.. అవసరం లేకపోయినా వివరాలు 2లో



## స్థానిక సంస్థల ప్రతినిధులతో నేడు జగన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ జగన్.. కేసులు పెట్టి వేధించినా.. ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని.. పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ సమావేశం నిర్వహించాలని వైఎస్ జగన్ నిర్ణయించారు. డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదా వరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలకు చెందిన 8 నియోజక వర్గాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో పాటు–, కో–ఆప్షన్ సభ్యులు హాజరుకా వాలని ఇప్పటికే సమాచారం అందించారు.. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపైనా దిశా నిర్దేశం చేయనున్నారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..

## మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు టీ–చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు– దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటు–న్న బృందాలు పిలుపునిస్తున్నాయి.


## వంశీ రిమాండ్ 15 వరకు పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్ 01:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. వల్లభనేని వంశీ రిమాండ్‌ను జిల్లా కోర్టు పొడిగించింది.. ఆత్కురులో 9 ఎకరాలు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నమోదైన కేసులో వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగించింది. వంశీ రిమాండ్‌ను ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు– ప్రకటించింది.. మరోవైపు, వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.. గన్నవరంలో సీతామహాలక్ష్మి అనే మహిళ స్థలం కబ్జా చేశారన్న కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ గురువారానికి వాయిదా వేసింది.. మరోవైపు.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న వంశీ ప్రధాన అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇచ్చింది న్యాయస్థానం.. దీంతో, బుధవారం నుంచి మూడు రోజుల పాటు రంగను సీఐడీ అధికారులు విచారించనున్నారు.. మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు అనుమతి ఇచ్చింది కోర్టు.. కాగా, ఇదే కేసులో ఏ71గా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఉన్నారు,

## కాకాణికి హైకోర్టులో చుక్కెదురు

**- మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు**

**అమరావతి,ఏప్రిల్ 01:** తెల్ల రాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసులో తొందరపాటు చర్యలు చేపట్టకుండా మద్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పింది.. ఈ కేసులో కాకాణి ఏ 4గా ఉన్నారు.. పోలీసులు రెండుసార్లు నోటీసులు ఇచ్చినా.. కాకాణి సహకరించటం లేదని ప్రభుత్వం.. హైకోర్టుకి తెలియజేసింది.. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు చేసినట్టు– కోర్టులో మెమో ఫైల్ చేసింది.. అయితే, హైదరాబాద్ లో ఉన్న కారణంగా పోలీసు విచారణకు హాజరు కాలేకపోయారని కాకాణి తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు.. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ గురువారానికి వాయిదా వేసింది.. అయితే, పోలీసులు రెండో నోటీసులు జారీ చేసిన.. వరుసగా రెండో రోజూ కూడా పోలీసు విచారణకు డుమ్మా కొట్టిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. ముందస్తు బెయిల్ కోసం.. మరోవైపు.. కేసు క్వాష్ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. కాకాణిపై తొందరు పాటు– చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు పేర్కొంది..



పొదులుకూరు పోలిసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా.. విచారణ జరిపి తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసిన న్యాయస్థానం.. వివరాలు సమర్పించాలని పోలీసులకి ఆదేశాలు జారీ చేస్తూ.. తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.

## ప్రజలే ముందు.. తరవాతే మిగతా పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చు కోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కఅషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు–బాటు–ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని చంద్రబాబు అన్నారు.

## గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

- భారీగా చెలరేగిన మంటలు....అలముకున్న పొగ
- 17 మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు



**అహ్మదాబాద్,ఏప్రిల్ 01:** గుజరాత్‌లోని బనస్‌కాంత జిల్లాలో విషాదకర సంఘటన చోటు– చేసుకుంది. ఈ జిల్లాలోని దీషా నగరంలోని టాపాసుల ఫ్యాకర్టీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళవారం ఉదయం 9.30లకు ఈ ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 17 మందికి పైగా మృతి చెందాగా.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో ఫ్యాకరీ నేలమట్టం అయింది. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ మాట్లాడుతూ.. ' రోజు ఉదయం అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతి చెందగా.. ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీ పూర్తిగా కుప్పకూలిపోయిందని అన్నారు. ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫ్యాక్టరీ ఓనర్ పరారీలో ఉన్నాడు. బనస్కాంతలోని దీసాలోని ధున్వా రోడ్డులోని బాణసంచా కర్మాగారంలో పేలుడు కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీసాలోని ధున్వా రోడ్డులో దీపక్ ట్రేడర్స్ అనే బాణసంచా కర్మాగారం ఉంది. ఈరోజు బాణసంచా తయారు చేస్తుండగా, పేలుడు పదార్థం అకస్మాత్తుగా పేలి, మంటలు చెలరేగాయి. బాణాసంచా కర్మాగారం కావడంతో క్షణాల్లోనే దట్టంగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించినట్లు– సమాచారం. ఆకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక శాఖ బృందం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

## వైద్యం వ్యాపారంగా మారింది

(మొదటి పేజీ తరువాయి)

ఆపరేషన్ చేస్తున్నారు. ప్రభుత్వ డాక్టర్లు గానీ.. ప్రైవేట్ డాక్టర్లు గానీ నార్మల్ డెలివరీస్ చేస్తే బాగుంటుందన్నారు.. ప్రజలు కూడా రకర కాల టెస్టులు రాస్తేనే మాకు సరిగ్గా డాక్టర్లు చూశారని అపోహాలో ఉన్నారని వ్యాఖ్యా నించారు మంత్రి సత్యకుమార్.. అటు–వంటి వారికి అవగాహన కల్పించాలి.. వచ్చిన పేషెంట్ ను చిరునవ్వుతో డాక్టర్లు స్వాగతం పలకాలని సూచించారు.. డాక్టర్లు సర్టిఫికెట్లను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలి.. కొత్త కౌన్సిల్, ఏపీఎంసీ సర్టిఫికెట్స్ రెన్యువల్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.. ఫారెన్ రిటర్న్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఏపీఎంసీ సభ్యులుగా డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కె.వి.సుబ్బానాయుడు, డాక్టర్ డి.శ్రీహరిబాబు, డాక్టర్ స్వర్ణగీత, ఎస్.కేశవరావు బాబు, డాక్టర్ సి.మల్లీశ్వరి ప్రమాణస్వీకారం చేయగా వారికి అభినందనలు తెలిపారు.. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడానికి, నైతిక ప్రమాణాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టు–బడి ఉందని చెప్పడానికి నిపుణులైన వైద్యులను ఏపీఎంసీ సభ్యులుగా నియమించడమే నిదర్శనం. అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని, వైద్య రంగాన్ని ఆదర్శనీయంగా నిలపాలని కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులను ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ కోరారు.

## పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం

- రాజమండ్రిలో వ్యక్తి అరెస్ట్..రిమాండ్
- పాస్టర్ మృతిపై వీడిన అనుమానాలు

**రాజమండ్రి,ఏప్రిల్ 01:** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. రాజమండ్రిలోని లలితా నగర్ ప్రాంత వాసి దేవబత్తుల నాగమల్లేష్ ని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. స్థానిక వీఆర్ఓ ఫిర్యాదు మేరకు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న మల్లేష్‌ని అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి మూడవ పట్టణ పోలీసులు తెలిపారు. కోర్టులో ప్రవేశ పెట్టిన మల్లేష్ కు రిమాండ్ విధించడంతో రాజమండ్రి జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై స్పష్టత వచ్చింది. బెజవాడలో ఉన్న 3 గంటలు ఏం చేశారనే దానిపై మిస్టరీ వీడింది. ఈ నెల 24న ప్రవీణ్ బెజవాడ మీదుగా రాజమండ్రి వెళ్తూ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. దీంతో బెజవాడ నగరంలో ఉన్న 200 సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు ప్రవీణ్.. విజయవాడ నగరంలో ఏం చేశాడనే విషయాన్ని గుర్తించి నివేదికను పోలీస్ కమిషనర్ (సీపీ)కి అందజేశారు పోలీసులు. విజయవాడ నగరంలో పాస్టర్ ప్రవీణ్ ఈ నెల 24న హైదరాబాద్ నుంచి రాజమండ్రి బయల్దేరుతూ గుంటుపల్లి నుంచి భవానీపురం వచ్చే మార్గంలో ఒకసారి బైకుపై నుంచి పడిపోయారు. ఈ సమయంలోనే ఆయన బుల్లెట్ హెడ్ లైట్ కూడా ధ్వంసమైంది.. ఆ తర్వాత భవానీపురంలో పెట్రోల్ బంకులో పెట్రోలు కొట్టుంచుకుని నగరంలో దుర్గగుడి ఫ్లై ఓవర్ మీదుగా బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పై ప్రయాణించి రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్నారు. పక్కనే ఉన్న టీస్టాల్ కు వెళ్లిన పాస్టర్ ప్రవీణ్ టీ తాగారు. ఇక, పాస్టర్ టీ తాగటానికి ముందు మొహం కడుక్కున్నారని టీస్టాల్ కార్మికుడు నాగార్జున తెలిపారు. ప్రవీణ్ బుల్లెట్ హెడ్‌లైట్ ఊడిపోయి ఉండటంతో నాగార్జున తన హోటల్ లో ఉన్న తాడు తీసుకువచ్చి బిగించాడు. అయినప్పటికీ హెడ్ లైట్ ఊడిపోవటంతో వైరు వంటి దానితో కట్టడానికి నాగార్జున హోటల్‌లోకి, ఎస్ ఐ సుబ్బరావు తన జీపు వద్దకు వెళ్లారు.. అయితే, తిరిగి వచ్చే సమయానికి పాస్టర్ ప్రవీణ్ అక్కడ నుంచి బుల్లెట్‌తో సహా వెళ్లిపోయారు.

## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

(మొదటి పేజీ తరువాయి)

లభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉంది. పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈనెల 2న లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారంనాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. వక్ఫ్ సవరణ బిల్లు–2024ను బుధవారంనాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటు న్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

## ఎటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు– చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ స్లపై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు– చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటు–లో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

## కక్షపూరిత కేసులకు భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

అసలు చట్టం ప్రకారం ఎవరిపై పెట్టకూడని కేసులు తన కుటుంబంపై పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి వేధింపులు తనకు కొత్తేం కాదని.. కేసులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎన్ని వేధింపులకు గురి చేసినా మాజీ సీఎం జగన్ ను వీడేది లేదని తేల్చి చెప్పారు. సివిల్ స్లపై శాఖ మంత్రి స్వయంగా వెళ్లి టన్నుల కొద్దీ రేషన్ బియ్యాన్ని పట్టుకుంటే వారిపై ఎందుకు క్రమినల్ కేసులు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లి సీజ్ ది షిప్ అన్న కేసుల్లో కూడా ఎందుకు క్రిమినల్ సెక్షన్లు పెట్టలేదని అడిగారు. తనపై పెట్టింది వేధింపులు కేసు మాత్రమే అని.. అది చట్టం ప్రకారం క్రిమినల్ కేసు కాదన్నారు. ఇలాంటి బెదిరింపులకు తాను ఎన్నడూ భయపడలేదని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతల ఇళ్ల చుట్టూ పోలీసులే ఉంటున్నారని.. అరెస్ట్ చేయడమే వారి పనిగా మారిపోయిందన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ వెంటే ఉంటామని పేర్ని నాని తెలిపారు. కూటమి తప్పుల్ని ఎండగడుతూనే ఉంటామని అన్నారు. వైఎస్ఆర్ సిపి నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు మేలు చేయకుండా వ్యవస్థలను వేధింపులకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వానికి జరిగిన నష్టానికి రెట్టింపు సొమ్ము జమ చేశామని చెప్పారు. తన భార్యపై తప్పుడు సెక్షన్లు పెట్టి అరెస్ట్ చేయాలని చూశారని, ఆ సెక్షన్లు వర్తించవని జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. తమ కుటు–ంబంపై తప్ప ఇప్పటివరకు ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, 'స్వయంగా పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి 22 వేల టన్నుల బియ్యం



# పేదలకు పట్టాభిషేకం

**- పేదరికం నిర్మూలన దిశగా నారా లోకేష్ అడుగులు.**
**- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేష్.**
**- నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల.**
**- మొదటి దశ లో మూడు వేల పట్టాల పంపిణీ కి రంగం సిద్ధం.**
**- మన ఇల్లు - మన లోకేష్ పేరుతో ఏప్రిల్ మూడు నుండి పట్టాల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం.**

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**లోకేష్ హామీ ఇస్తే నెరవేరినట్టే.. మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. ఎంతో మంది నాయకులు హామీ ఇచ్చారు కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చేస్తూ నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీ తో మంగళగిరి ప్రజలు నారా లోకేష్ ను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుండే నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పనిచేస్తున్నారు. ఎన్నికల ముందు లోకేష్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇల్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్దీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఎంతోమంది నాయకులు వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో లబ్ది పొందినా ఆ హామీ అమలుకు కనీస కృషి చేసింది లేదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేష్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుండి వివిధ శాఖల తో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇల్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను నారా లోకేష్ స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకోని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇల్ల పట్టాల పంపిణికి రంగం సిద్ధం చేసారు నారాలోకేష్. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్దీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు నారా లోకేష్. పట్టాల పంపిణితో పేదలకు భరోసా లభించనుంది. ఏప్రిల్ 3 న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో అందజేయనున్నారు. నారా లోకేష్ స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు- మన లోకేష్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 తేదీ నుండి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదిక పై లబ్ధిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4 న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారు లకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అంద జేస్తారు, ఏప్రిల్ 8 న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్,డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12 న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేష్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనాయకులు, నారాలోకేష్ భారీ విజయాని కి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మణి**



**అక్షర విజేత కుప్పం :** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో మంగళ వారం పంపిణీ జరిగింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలోనే ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలందరికీ పెన్షన్‌లు అందుతున్నాయన్నారు. ఇళ్ల వద్దకేపెన్షన్‌తీసుకున్న లబ్ధిదారులు హర్షంవ్యక్తం చేశారు.

# సాధారణ కాన్పులను ప్రోత్సహించాలి...

**చింతలపూడి ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి...**



**అక్షరవిజేత.,చింతలపూడి:-**సాధారణ కాన్పుల వల్ల తల్లి త్వరగా కోలుకోవడం వలన కాన్పు జరిగిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వొచ్చని చింతలపూడి ఏరియా హాస్పిటల్ సివిఎస్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ విజయలక్ష్మి తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సాధారణ కాన్పుల వల్ల ఆసుపత్రిలో రెండు లేదా మూడు రోజులు ఉన్నా సరిపోతాయని, అదే సిజేరియన్ కాన్పుల వలన ఆసుపత్రిలో వారం రోజుల వరకు ఉండవలసి వస్తుందని తెలిపారు. సాధారణ కాన్పుల వల్ల తల్లి త్వరగా కోలుకోవడం వలన కాన్పు జరిగిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వచ్చని దానివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది మరియు బిడ్డ శారీరకంగా మానసికంగా బాగా ఎదుగుతారని తెలిపారు. సాధారణ కాన్పు వల్ల తల్లి త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సిజేరియాన్ ఆపరేషన్ వలన అంటువ్యాధులు బ్లీడింగ్ మొదలకు సమస్యలు రావచ్చని తదుపరి కాన్పులలో కూడా సమస్యలు రావచ్చని అందువలన సాధారణ కాన్పులు సిజేరియన్ కాన్పులకంటే మంచిదని పరిస్థితుల్లో బట్టి అవసరం అయితే మాత్రమే సిజేరియన్ ఆపరేషన్ చేయించవలెనని తెలిపారు.

# సమాజ జాగృతంలో జర్నలిస్టులు కీలకం

**సమస్యలు ఎత్తి చూపడమే కాదు..**
**సమాజిక సేవలో ముందుడటం ఆదర్శనీయం**
**జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ**
**అడపా అశోక్‌కుమార్ మిత్రులు పలు సేవా కార్యక్రమాలుగాను ఉత్తమసేవా పురస్కారం అందుకున్న ప్రెస్‌క్లబ్ నాయకులకు సత్కారం..**





**అక్షర విజేత చిలకలూరిపేట :**సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, సమాజంలో మార్పు కోసం ప్రయత్నిస్తునే, సమాజ సమాజిక సేవలో కూడా జర్నలిస్టులు భాగస్వాములు కావడం అభినందనీయమని జనసేనపార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ అన్నారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఏపీయూ డబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్‌కుమార్, కార్యదర్శి షేక్ దరియావలి ఉగాది సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు చేతులుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలనేని చరణ్‌తేజ కార్యాలయంలో వీరిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కోట్ల మందిని కదిలించి చైతన్యం చేసే సాధనం జర్నలిజమని,పత్రిక విలేకరులు తమవృత్తిపట్ల వన్నె తెచ్చేవిధంగాపనిచేయాలని సూచించారు.

**సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు పాత్ర కీలకం..**

ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికిను కష్టాలు కూడా లెక్కచేయకుండా పత్రికా ప్రతినిధులు పనిచేయటం స్ఫూర్తిదాయకమని మండలనేని చరణ్‌తేజ అన్నారు. సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు పాత్ర కీలకంగా ఉంటుందని, సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కార మార్గాలు చూపడంతోపాటు, సేవా కార్యక్రమాల్లోనూ తాము సైతం ప్రెస్ క్లబ్ పనిచేయడం ఆదర్శనీయని కొనియాడారు. సమస్యలను వార్తలుగా మలచటమే కాకుండా, సమాజానికి సేవా చేయాలన్న సంకల్పంతో కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ విజయవాడ వరదబాధితులకు సహాయం వరకు అడపా అశోక్‌కుమార్ మిత్రులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ప్రతి జర్నలిస్టు సామాజిక స్పృహ, సామాజిక బాధ్యత, సామాజిక భద్రత కలిగి ఉండాలన్నారు. జర్నలిస్టులు వారికున్న సమాచారంతో వాస్తవ కథనాలు ఇస్తుంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు పాజిటివ్‌గా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత రాగద్వేషాలు పెంచుకోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సాక్షిత ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో తోట మల్లికార్జునరావు, శివనారాయణ, జన సైనికులు జాగ్రోద్ స్వామి, గుంజి,దాసరి కొండలరావు,తదితరులు ఉన్నారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

**ఎమ్మిగనూర్ 32 వ వార్డు నందు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ జయనాగేశ్వర్ రెడ్డి పింఛన్లు అందజేశారు**



**అక్షర విజేత ఎమ్మిగనూరు:** ఎమ్మిగనూరు టౌన్ చిన్ నందు వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే కి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నేతృత్వంలో టీడీపీ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసమే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు పంపిణీ చేసిన:ప్రత్తిపాటి..

**మస్తాన్ వలి నీ అభినందించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి**



**అక్షర విజేత లింగం గుంట్ల:**చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలోనీ లింగంగుంట్ల గ్రామంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు, మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మస్తాన్ వలి ఆధ్వర్యంలో 200 వందల మందికి చీరాల పంపిణీ కార్యక్రమంలో మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని చీరాల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ముందుగా అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలుతెలిపారు. పవిత్రమైన రంజన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించి ఉన్నా దానిలో కొంత పరులకు దాన ధర్మాలు చేయడం వంటి సమాజ హితం కోసం ఎన్నో గొప్ప విషయాలను ముస్లింల పవిత్ర గ్రంథమైన కురాన్ మనకు తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఏ మత గ్రంథమైన చెప్పేది ఒక్కటే మానవ సేవే మాధవ సేవా అని అయితే,రంజన్ మాసంలో పేద ధనిక తార తమ్యం లేకుండా అందరు పండుగ జరుపుకోవాలని సారాంశంను ఖచ్చితంగా రంజాన్ పండుగ సందర్భంగా ఆచరించటం జరుగుతుంది దాంట్లో భాగంగానే ప్రతీ ఏటా యువ నాయకుడైన మన మస్తాన్ వలి పేదలకు తన వంతు సహాయం చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ , మునిసిపల్ చైర్మన్ రఫాని , తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా , జవ్వాజి మదన్ , పఠాన్ సమద్ , గంగా శ్రీనివాసరావు , కందుల రమణ ,మద్దుమల రవి,కౌన్సిలర్ మౌలాలి, కోడె మణి, కిషోర్, మరియు మండలం, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీతో రైతులకు మేలు.

**నీటి తొట్టే పనులకు శంకుస్థాపన.**



**అక్షర విజేత,కొయ్యూరు:**కొయ్యూరు మండలం కొయ్యూరు గ్రామంలో సర్పంచ్ మాకాడ బాలరా జు, ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు. బిజెపి నాయకుడు మేడిబోయిన చక్రరావు. చేతుల మీదుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా పశువుల త్రాగునీ టి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ..కొయ్యూరు మండలంలో 22 పంచాయతీల్లో ఈ పశువుల నీటి తొట్లను నిర్మిస్తు న్నట్టు ఒక్కో నీటి తొట్టికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 33 వేల రూపాయలు నిధులను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడి బోయిన సత్తిబాబు,జీలకర్ర శ్రీను,నేమాని సత్య నారాయణ,వంజరి సన్యాసిరావుపంచాయతీ కార్యదర్శినాయుడు,వీఆర్పీ ధమంతి,కృష్ణ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పాలన...



**వీరవాసరం మండలంలో రూ 69 లక్షలతో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి....**





**అక్షరవిజేత,భీమవరం :**గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పాలన అంది స్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పుల పర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. ఉగాది ఉత్సవాలు పల్లె పండుగలో భాగంగా వీరవాసరం మండలం లోని పలు గ్రామంలో సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారం భించారు. నవుదురు గ్రామం లో 36 లక్షలతో 3 సీసీ రోడ్లు, కొణితవాడ గ్రామంలో రూ13 లక్షలతో సీసీ రోడ్డు, ఉత్తర పాలెం గ్రామంలో రూ 10 లక్షలతో సీసీ రోడ్డు, రాయకు దురు గ్రామంలో రూ 10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను సుమారు రూ 69 లక్షలతో రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అన్ని గ్రామాల్లోనూ సిమెంట్ రోడ్లు వేయిస్తున్నామని, కోట్లాది రూపాయలతో గ్రామాలను సుందరీకరణ చేశామని అన్నారు. పల్లెల్లో పండుగ వాతావరణం తెచ్చేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆనాడు చంద్రబాబు స్ఫూర్తితో గ్రామాల్లో రోడ్లు వేశారని, గత జగన్ ప్రభుత్వం రోడ్లు వేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు,ఎంపీపీలు, గ్రామ సర్పంచ్‌లు,ఇన్‌ఛార్జ్‌లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం టిడిపి పార్టీ ఇంచార్జ్. ఎన్.రాఘవేంద్ర రెడ్డి.



**అక్షర విజేత మంత్రాలయం:** మంత్రాలయం మండలం సౌలహళ్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వృద్ధులకు వికలాంగులకు అలాగే పెన్షన్ లబ్ధిదారులకు మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. సచివాలయం సిబ్బందితో పంచాయతీ సెక్రెటరీ గౌతమి కలిసి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ఎన్.రాఘవేంద్ర రెడ్డి. మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ చేయడం అనేది లబ్ధిదారులకు ఎంతో సంతోషకరమైన విషయమని,గత వైసిపి పాలనలో ఒకటవ తేదీ ఆదివారం వస్తే మూడో తేదీ పెన్షన్ పంచే వాళ్ళని ఇప్పుడు ఆ సమస్య లేకుండా అధికారులకు ఒక్కరోజే ముందే డబ్బులు అందించి పెన్షన్ పంపిణీ చేసి లబ్ధిదారు కళ్ళలో కూటమి ప్రభుత్వం ఆనందం చూస్తుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ ఆర్.లక్ష్మయ్య,జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ ,మాలపల్లి లక్ష్మన్న,మలపల్లి వీరేష్ బోయ శివరాముడు, ఆంజనేయ్య, రమేష్, షాహిద్ అలీ,కమ్మరి ఆంజనేయ్య, పెద్దనరసింహులు, బాషా, రమేష్, లక్ష్మి కాంత్, వీరేష్, మరియు టీడీపీ నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# వైద్య రంగంలో విలియం హార్వే చేసిన సేవలు ఎనలేనివి...



**అక్షరవిజేత,భీమవరం :** భీమవరంలోని జిల్లా రెడ్ క్రాస్ శాఖ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో విలియం హార్వే జయంతి నిర్వహించారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఎంఎస్ శివరామ బద్రి రాజు మాట్లాడుతూ విలియం హార్వే వైద్య రంగంలో చేసిన అనేక రకాల సేవలు ఎనలేనివని అన్నారు. రక్త ప్రసరణ వ్యవస్థలో ఆయన చేసిన పరిశోధన గురించి తెలియజేశారు. రెడ్ క్రాస్ సీనియర్ లైఫ్ మెంబర్ గోపిశెట్టి మురళీ కృష్ణారావు మాట్లాడుతూ విలియం హార్వే గుండె, మెదడుకి జరిగే రక్త ప్రసరణపై చేసిన పరిశోధనలు ఇప్పటికీ రక్త ప్రసరణ వ్యవస్థకి మూలాలుగా నిలుస్తున్నాయన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రక్తదాతలకి అవశ్యకత నేటి సమాజానికి ఎంతో ముఖ్యమని, ప్రతి శనివారం రక్తదానాన్ని పెంపొందించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ గవర్నమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రెడ్ క్రాస్ సంస్థలో రక్తదానం చేయడం ద్వారా ప్రజలకి మరింత ఉపయోగమని ఇటువంటి అధునాతన రక్తనిధి కేంద్రం మన ప్రాంతంలో ఉండటం ఎంతో మంచిదన్నారు. అనేకసార్లు రక్తదానం చేసిన కొప్పినీడి బాబీని, డిఎన్నార్ కళాశాల ఎన్ సీసీ విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ శీలం మల్లేశ్వరరావు, సిరిగినీడి శ్రీనివాస్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అగ్నికి ఆహుతైన పొగాకు బ్యార్నీ...

**నాలుగు లక్షల మేర ఆస్తి నష్టం**



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల సమీపంలో ప్రమాదవశాస్తూ పొగాకు బ్యార్నీ అగ్నికి ఆహుతి అవ్వడం జరిగింది. వివరాల్లోకి వెళితే పొగాకు కౌలు రైతు ముప్పాళ్ళ వెంకయ్య స్థానిక పొగాకు రైతు వద్ద బ్యార్నీని లీజుకు తీసుకోని పంటను పండించుతున్న సందర్భంలో బ్యార్నీ లో క్యూరింగ్ లో ఉన్న పొగాకు ఆకు దాని లోపల గల గొట్టాలపై పడడంతో హఠాత్తుగా మంటలు అలుముకు న్నాయి.చేతికొచ్చిన పొగాకు పంట మొత్తం కాలి భూడిద అవ్వింధని..స్థానికుల సమాచారం మేరకు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా ..సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు 4లక్షలు ఆస్థి నష్టం వాటిల్లిందని కౌలు రైతు ముప్పాళ్ళ వెంగయ్య తనను టోబాకు బోర్డు అధికారులు ఆదుకోవాలని అతని ఆవేదన వ్యక్తం చేశారు.ద

# మున్సిపల్ చైర్మన్ రఫాని నీ కలసి స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు తొలగించాలని కోరిన

**టీడీపీ నాయకులు**



**అక్షర విజేత చిలకలూరిపేట:**పట్టణ పురపాలక సంఘం నందు ఈనెల 20వ తారీకు జరగబోవు క్రైస్తవ సమాజానికి ప్రధానమైన పండుగ ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రతి క్రైస్తవుడు వారి యొక్క పూర్వీకుల సమాధులు శుభ్రపరచుకొనుటకు సాంప్రదాయంగా ఉన్నందున పట్టణంలోని ఐదు స్మశాన వాటికలు అపరిశుభ్రంగా ఉన్నటువంటి స్మశాన వాటికలను శుభ్రం చేయవలసినదిగా మరియు స్మశాన వాటిక లోని బోరింగ్ లను రిపేర్ చేయవలసినదిగా మున్సిపల్ చైర్మన్ షేక్. రఫానీ కి పట్టణ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి, కొండ వీరయ్య, గట్టుపల్లి మాణిక్యరావు, శానం శ్రీనివాసరావు, కొండేపాటి రమేష్ బాబు, తాడి మల్ల చందు.తదితరులు కోరారు.

# మాట ప్రకారం పింఛన్ ఒకేసారి పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే....

**ఎమ్మెల్యే అంజిబాబు...**



**అక్షరవిజేత,భీమవరం :** పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. వీరవాసరం మండలం కోణితవాడ గ్రామంలో లబ్దిదారులకు మంగళవారం ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి మూడు నెలల పింఛనును ఒకే సారి అందించారు. ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే అందిస్తూ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామస్తులు, ఎంపీటీసీలు, ఎంపిపి, సర్పంచ్ లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# 200 విసినకర్రలతో అమ్మవారికి అలంకరణ...



**అక్షరవిజేత,భీమవరం :** భీమవరం మెంటేవారి తోట లోని శ్రీవిజయకనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో వసంత నవరాత్రులు 3వ రోజు పురస్కరించుకుని మంగళ వారం 200 విసనకర్రలతో అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటి అధ్వర్యంలో మద్దాల సత్యనారాయణ, లక్ష్మీ బ్రహ్మాజీ దంపతుల సౌజన్యంతో అమ్మవారికి అభిషేకం, శ్రీచక్రార్చన, కుంకుమార్చన, నక్షత్ర హారతులు, నీరాజన మంత్ర పుష్పాలతో పూజలు నిర్వహించారు. అనంతరం కోటి విజయ గణేష్ కుమార్ దంపతుల సహకారంతో 200 విసనకర్రలతో అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# నియోజకవర్గం లో ఎక్కడ ఆక్రమణలకు పాల్పడినా కొట్టించేస్తా



**అక్షర విజేత పెందుర్తి::** నియోజకవర్గంలో ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడినా, అటువంటి ఆక్రమణలను కొట్టించె విధంగా చర్యలు తీసుకుంటామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు,మంగళవారం నియోజకవర్గం పరిధి 95వ వార్డు పాపిరాజుపాలెంలొ ఎన్టీఆర్ భరొషా పెంక్షన్లు జివిఎంసి అధికారులతొ కలసి పంపిణీ చేశారు, సంక్షేమం అభివృద్ధి సమపాలుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిచటమె కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు,జనసేన నాయకులు రాపర్తి కిషోర్,దాట్ల మధు,పార్వతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ హార్టికల్చర్ లో సేంద్రీయ విధానంలో లాభాలు పొందవచ్చు...

**అక్షరవిజేత,భీమవరం:**వ్యవసాయంతోపాటుసేంద్రియ పద్ధతులు ఆచరించిహార్టికల్చర్ లోనులాభాలుఆర్జించవచ్చునని భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో టెక్నాలజీని ఉపయోగించి వ్యవసాయంతో పాటు హార్టికల్చర్ కూడా సేంద్రియ పద్ధతుల్లో ఎటువంటి క్రిమి సంహారక మందులు వాడకుండా రైతులను చైతన్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఉన్నత భారత్ అభియాన్( యు బి ఏ) ద్వారా ఈ కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఇంజనీరింగ్ కళాశాలకు ఐదు దత్తత గ్రామాలను ఎంపిక చేయాలని సూచన చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్ ఆర్ కె ఆర్ , యూబిఏ ఆధ్వర్యంలో పెద్ద అమీరం, కాళ్ళ , కోపల్లె, జక్కారం, కాళ్ళకూరు గ్రామాలలో యూబీఏ సెల్ పలు కార్యక్రమాలు చేపట్టింది అన్నారు . ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆర్గానిక్ తో హార్టికల్చర్ సాగుపై రైతులను చైతన్యం చేయాలని యు బి ఎ జాతీయ స్థాయిలో నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యూబీఏ కోఆర్డినేటర్ డాక్టర్ టి రాంబాబు పర్యవేక్షణలో మోగల్లు గ్రామంలో సాగుతో పాటు సేంద్రియ పద్ధతుల్లో హార్టికల్చర్ సాగు చేస్తున్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు వ్యవసాయ



క్షేత్రాన్ని ఏయు యు బి ఏ కోఆర్డినేటర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగపతి రాజు మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల లో తను సాగుచేసిన బొప్పాయి పంటను చూపించి అది ఏ విధంగా లాభాలు అందిస్తుందో చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యు బి ఎ , ఏయూ కోఆర్డినేటర్ తో కలిసి కళాశాల యూబీఏ విలేజ్ కోఆర్డినేటర్స్ డాక్టర్ రాంబాబు, డాక్టర్ కే మెహర్ గణేష్, డాక్టర్ సూరిబాబు, డాక్టర్ రఘు, డాక్టర్ జీవన్ కుమార్ లు వ్యవసాయ క్షేత్రం సందర్శించిన అనంతరం మాట్లాడుతూ పొలం గట్లపై హార్టికల్చర్ సాగు చాలా చక్కగా ఉందని దత్తత గ్రామాల్లో బొప్పాయి, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్,




మామిడి, జామను గ్రామాల్లో టెక్నాలజీని ఉపయోగించి ఎటువంటి పురుగు మందులు వాడకుండా పెంచేందుకు రైతులను ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ గట్లు వెడల్పుగా వేసి హార్టికల్చర్ సాగు చేస్తే మంచి ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. దీనివల్ల వరి సాగుకు ఎటువంటి నష్టం లేదన్నారు. మార్కెట్లో కూడా బొప్పాయి కి మంచి డిమాండ్ ఉందని సేంద్రియ సాగు పద్ధతిలో తయారైన బొప్పాయి మంచి రుచికరంగా కూడా ఉంటుందని ఆయన చెప్పారు.

# ప్లాస్టిక్ వాడకం అనారోగ్య హేతం...

**అక్షరవిజేత,భీమవరం :** అనునిత్యం ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడు తుందని, ప్లాస్టిక్ వాడకం అనారోగ్య హేతువని ఒంటెద్దు బళ్ల, తోపుడు బండ్ల సంఘం సభ్యులు శ్రీనివాస రావు, రుద్రాక్షుల మావుళ్ళయ్య, సన్యాసి రావు అన్నారు. భీమవరం నాచువారి సెంటర్ లో మంగళవారం భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మా సంఘం ద్వారా ఈ విషయంపై ప్రచారం



నిర్వహిస్తామని, ప్లాస్టిక్ ఎవరైనా వాడితే పట్టుకుంటామని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి నుంచి ప్లాస్టిక్ నిషేధంపై సోదాలు నిర్వహించి జరిమానాలు వేస్తామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంపై ఇంటింటికి ప్రచారాలు చేస్తున్నామని అందరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఒంటెద్దు బళ్ల, తోపుడు బండ్ల సంఘం సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

# రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**ఎలాంటి లోపాలకు తావు లేకుండా రీ సర్వే పూర్తి చేయాలి**
**మాదేపల్లిలో రీసర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**
**ఏటువంటి లోపాలకు తావు లేకుండా రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.**

**అక్షరవిజేత,. ఏలూరు:-** మంగళవారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న రీసర్వేను కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రీసర్వే ఎంత మంది చేస్తున్నది, ఎన్ని



ఎకరాలు చేస్తున్నారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీసర్వే చేసే భూముల్లో ముందుగా రైతులకు నోటీసులు ద్వారా తెలియజేస్తుంది లేనిది ఆరా తీశారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, చిన్న తప్పు కూడా ఆస్కారం లేకుండా రీసర్వే పూర్తి చేయాలన్నారు. మాదేపల్లి గ్రామాన్ని ప్రభుత్వం రీసర్వే ప్రాజెక్ట్ పైలేట్ గా ఎంపిక చేయడం జరిగింది. గ్రామంలో 1507 ఎకరాల 98 సెంట్లు భూమి ఉండగా దానిని రీ సర్వే 6 బ్లాక్స్ 250 ఎకరాలు వచ్చేటట్లుగా విభజించి రీ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాలపై వచ్చిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, తహశీల్దారు శ్రీనివాస్, రీ సర్వే డిటి నాగమణి, పంచాయితీ సెక్రటరీ సుమతీ, గ్రామ సర్వేయర్లు, మండల సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# మన్యం సిగలో జనసేన జెండా?

**జనసేన పార్టీలో భారీ చేరికలు.**

**అక్షర విజేత,హుకుంపేట :**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం రాప పంచాయతీ కె తాడి పుట్టు గ్రామంలో జనసేన పార్టీ మండల సంయుక్త కార్యదర్శి జన్ని లింగన్న ఆధ్వర్యంలో ఈరోజు జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం గ్రామంలోని సుమారు ముప్పై మందికి పైగా అరకు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి,మండల అధ్యక్షులు కోటేశ్వర రావు పడాల్ జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరణంగా ఆహ్వానించారు.కార్యక్రంలో ముఖ్య అతిధిగా అరకు



నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి, హుకుంపేట మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్ పాల్గొన్నారు. చిరంజీవి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క జనసైనికుడు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపరచాలని. అతి త్వరలో మేనిఫెస్టోలోని ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.ప్రజలు గమనించాలని కోరారు.కోటేశ్వరరావు పడాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, అభద్రత తప్ప అభివృద్ధి అనేదే లేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు తీర్చడమే కాకుండ అభివృద్ధి,సంక్షేమం రెండు సమావుజ్జీగా ముందుకు నడుపుతుందని అన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శోభ రాంబాబు దొర, బూడిద నాగరాజు,కార్యదర్శులు శరభ ప్రసాద్, దుంబేరి చిరంజీవి, జన్ని సతీష్,పాంగి నరసింగరావు,మజ్జి రామకృష్ణ,బాకూరు కామేశ్వర రాజు, జనసైనికులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పశువులకు,వన్య ప్రాణులకు కుండీలు..



**నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జడ్పీటిసి కామ్రేడ్ దీసారి గంగరాజు..**

**అక్షర విజేత అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పరిధిలో గల చిలకలగెడ్డ పంచాయితీ దిగువ బూడి గ్రామంలో పశువులకు, వన్యప్రాణులకు,జంతువులకు త్రాగునీటి కుండీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతగిరి జడ్పీటిసి దీసరి గంగరాజు ఈ సందర్భంగా జడ్పీటీసీ కామ్రేడ్ దీసరి గంగరాజు మాట్లాడుతూ నీటి సమస్య మానవ మనుగడకే కాదు,మూగ జీవులుగా ఉన్న పశుసంపదతో పాటు జీవకోటి వన్య ప్రాణులకు కూడ నీరు అవసరం, వేసవి కాలంలో మనుష్యులకు నీరు లేక పోతే నీరు కావాలని పోరాడుతున్నాము. మరి మూగ జీవులు,వన్య ప్రాణులు ఎవరితో పోరాడతాయి .సమాజంలో మనుష్యులందారు మానవీయ కోణంలో పశువుల,వన్య ప్రాణులు, జంతువులు త్రాగడానికి త్రాగునీటి కుండీలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం గొప్ప విషయంగా గర్వ పడుతున్నాము.మండలంలో ఇప్పటికే వివిధ గ్రామాల్లో 19 త్రాగునీటి కుండీలు మంజూరు అయ్యాయని వాటిని ప్రజలు వినియోగించుకోవాలని, ఒక్కొక్క కుండీకి 30 వేల రూపాయలు నిధులు మంజూరు అందరూ వినియోగించుకోవాలని కోరాడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎంపిపి శెట్టి నీలవేణి,ఎంపిటిసి తడబారికి మితుల,సర్పంచ్ మజ్జి అప్పారావు జనసేన మండల అధ్యక్షుడు



చిట్టం మురళి,అనంతగిరి ఎపిఓ.1 ఆర్ సన్యాసినాయుడు,ఎపిఓ 2 కె అర్జున్ వెటర్నరీ అసిస్టెంట్ అనీల్, టెక్నికల్అసిస్టెంట్లు,శివలక్ష్మి,శోభన్, చంటిబాబు,కొండలరావు ఫీల్డ్ అసిస్టెంట్లు టిడిపి నాయకుడు చంటి బాబు, సోమ బాబు గిరిజన సంఘం నాయకులు నరాజీ సురేష్ బాబు,పాంగి రాము, ఎస్ రాజు,ఎస్ సుబ్బారావు వార్డు మెంబర్ బూరు మల్లయ్య, పోలయ్య,సోమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# బ్లూ మీడియాపై నిప్పులు చెరిగిన జనసేన మండల అధ్యక్షులు రాజేంద్ర

**గోపాలపురం అక్షర విజేత:** జనసేన పార్టీ నాయకులపై అసత్య ప్రచారాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని జనసేన మండల పార్టీ అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర హెచ్చరించారు.మంగళవారం మండలంలోని జనసేన పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షులు పోల్నాటి. రాజేంద్రప్రసాద్ పాత్రికేయులతో మాట్లాడుతూ. పవన్ కళ్యాణ్ ఆశయ స్ఫూర్తితోజనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అవినీతి రహిత సమాజం కోసం కృషి చేస్తున్నారని,అన్నారు. జనసేన పార్టీలో నిస్వార్థంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ, తన దైన శైలిలో అనేక సేవలు అందిస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పై అసత్య ప్రచారం చేయడం తగదని పాత్రికేయులకు హితవుపలికారు. సత్య అసత్యాలను తెలుసుకుని న్యూస్ వేయాలని, జనసేన నాయకుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా న్యూస్ రాయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. నల్లజర్ల మండలంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేస్తే కూటమి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు సమస్యపై, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠినంగా శిక్షించాలని మాట్లాడితే, ఆయనపై తప్పుడు రాతలు రాశారని,



పలు పత్రికలను విమర్శించారు.గత సెప్టెంబర్ లో విజయవాడ లో వచ్చిన వరదలకు పార్టీ పిలుపుమేరకు, ముందు ద ఫాలో వరద బాధితులకు ఆహార పొట్లాలు, వాటర్ ప్యాకెట్లు అందించ డం జరిగిందని అన్నారు. అనంతరం బాధితులకు బియ్యం సేకరించాలని సదువు దేశంతో గోపాలపురం నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు విజయవాడలో వరద బాధితులకు ఆహారాన్ని అందించే ఉద్దేశంతో ఆయన అంకిత భావంతో ఇంటింటికి తిరిగి,బియ్యం సేకరించడం జరిగిందని అన్నారు.జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వరద బాధితులకు అందించాలని అనుకున్నాం. కానీ అనివర్య కారణాలవల్ల అందించలేకపోవడానికి ఎంతగానో చింతిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ పిలుపు మరకు ఇంటింటికి తిరిగి 40 టన్నుల బియ్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ప్రభుత్వం బియ్యం అవసరం లేదు. అన్ని సర్దుకున్నాయని తెలపడంతో ఆ బియ్యం స్టోరేజ్ లో ఉన్నాయని అన్నారు.బియ్యం విషయంపై జనసేన పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడి పోలవరంలో వరదలు రావడంతో ఎమ్మెల్యే సిరి బాలరాజును సంప్రదించగా పోలవరం నియోజకవర్గంలో బియ్యం పంచడానికి, సిద్ధపడగా కుకునూరులో కూడా ఇబ్బందులేదని తెలపడంతో ఆ బియ్యం మిగిలిపోయాయని అన్నారు. జనసేన పార్టీ పెద్దల అనుమతితో ఆ బియ్యాన్ని చేపల చెరువుల యజమానికి, సుమారు10 లక్షల అరవై వేల రూపాయలకు బియ్యాన్ని అమ్మినట్లు తెలిపారు. ఆ అమౌంట్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా సీఎం సహాయ నిధికి అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోసిన గణపతి వడ్డీ రామలీలధర్, పగడాల రాంబాబు, ఉమామహేశ్వరరావు, టి నరేంద్ర, సత్యనారాయణ, జనసైనికులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి నా లక్ష్యం ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం అక్షర విజేత:** ప్రజా సేవే పరమావధిగా సొంత నిధులతో, ప్రభుత్వ ఆసుపత్రిలోఅభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే సొంత నిధులతో లక్ష 75 వేల రూపాయలు విలువగల, ఏసీలు, ఆధునిక సౌకర్యాలు అందజేయడం అభినందనీయం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని గోపాలపురం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా రూపొందిస్తానని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు.ప్రజా సంక్షేమం కోసం ప్రజాసేవ పరమావధిగా భావిస్తూ, తన సొంత నిధులతో రాజకీయాలలో సరికొత్త కోణాన్ని ప్రతిబిబిస్తూ, తన జీతంతో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మహిళ వార్డులలో రెండు ఏసీలు, పురుషుల వార్డులో ఒక ఏసీ ఏర్పాటు చేయడం,ప్రజారోగ్య పరిరక్షణకు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తీసుకున్న నిర్ణయానికి ఆయన ప్రజా సేవకు



నిదర్శనమని, ఉదారత, సేవ గుణంతో పలువురికి మార్గదర్శకం కావాలని, పలువురు మండల సీనియర్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ టిడిపి అధ్యక్షురాలు కాకర్ల రామ తులసి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హెుతా రాజబాబు, ఈలి శరత్ బాబు, కొర్లపాటి



రాము, జేష్ట శ్రీనివాసరావు, కాట్రగడ్డ సురేష్, జేష్ట శ్రీధర్, కూనపోం.ప్రసాద్ బాబు, భూరెడ్డి వాసు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఎమ్ జన్మాన్ గృహాలకు గ్రౌండింగ్ వేగవంతం చేయండి..

**అరకు నియోజకవర్గం కన్వీనర్ శెట్టి రాజు..**



**అక్షర విజేత అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద చేడుతున్న గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని,నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని బి జే పి అరకు నియోజకవర్గం కన్వీనర్ శెట్టి రాజు ఇంజనీర్లను,అధికారులను హెచ్చరించారు. అనంత గిరి మండలంలోని పీఎం జన్మన్ కింద నిర్మించిన గృహాలను మంగళవారం ఆయన పరిశీ లించారు.907 గృహాలకు 545 గృహాలు మాత్రమే పనులు ప్రారంభం కావడంపై ఆరా తీశారు. మిగిలిన గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలని,అలసత్వం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా 11 మండల్లాల్లో మొత్తం 31343 గృహాలకు17242 గ్రౌండింగ్ చేసి 55% మాత్రమే అవ్వడం పై కలెక్టర్ స్పందించి త్వరగా పను లు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.గృహ నిర్మాణాల వల్ల వలసలు వెళ్లకుండా గ్రామం లోనే పనులు లభిస్తాయని కూలీలకు,మేస్త్రీలకు ఇదొక సదవకాశమని వివరించారు.ఈ కార్యక్ర మంలో బిజేపి అనంతగిరి మండల అధ్యక్షులు సోమరాజు,కార్యవర్గ సభ్యులు పాల్గున్నారు.

# జివిఎంసి 14వ వార్డు లో ఎన్టీఆర్ భరోషా పెంక్షన్లు పంపిణీ

**అక్షర విజేత. విశాఖ బ్యూరో::**జివిఎంసి పద్నాలుగవ వార్డు పరిది సీతమ్మ దారలో ఆ వార్డు జనసెన అధ్యక్షుడు ఇజ్జవరపు క్రిష్ణ చేతులమీదుగా మంగళవారం ఎన్టీఆర్ భరోషా పెంక్షన్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందె విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు, కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# 2025-26 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధి పథకం కింద 34 కోట్లతో అభివృద్ధి పనులు.....

**ప్రభుత్వ విప్ దివ్య.**



**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా ,తుని నియోజకవర్గంలో పరిధిలో 2025బి26 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధి పథకం కింద 34 కోట్లు రూపాయలతో అభివృద్ధి పనులు చేపడతామని ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఒక ప్రకటనలో తెలిపారు.జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీకి 300దరోజులు పనిదినాలు కల్పించడం జరుగుతుందని,ఇందు కోసం 11.35 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు ఇందులో భాగంగా కోటనందూరుమండలంలో 266 తొండంగి మండలంలో 48 తుని మండలంలో 248 ఎన్ఆర్జీఎస్ పథకం కింద చేపట్టి సాగునీటి కాల్వలు, సేద్యపు నీటి చెరువులను అభివృద్ధి పరుస్తామన్నారు.. అదేవిధంగా పనులకు గాను 33.43కోట్లు సిమెంట్ రోడ్లు, క్యాటిల్ షెడ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. 29.33 కోట్లతో 20.99 కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు 4.10 కోట్లతో 205 క్యాటిల్ షెడ్లు నిర్మిస్తామన్నారు

# యానాం అక్రమ డీజిల్ ఆంధ్రకు కోట్ల నష్టం



**అక్షరవిజేత, అమలాపురం :**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ ని కోనసీమ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కలిసి విజ్ఞప్తిని చేశారు. యానాం నుండి అక్రమంగా వస్తున్న డీజిల్ ఆయిల్ వలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి రావలసిన టాక్స్ కొన్ని కోట్ల రూపాయలు నష్టం గూర్చి వివరించారు.కోనసీమ జిల్లాలో ఉన్న కన్స్యూమర్ బంక్ ల పేరుతో అక్రమ ఆయిల్ అమ్మకాలు గూర్చికేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి కి పిర్యాదు చేయుట కొరకు అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ సభ్యులు కుసుమ అనీల్ కుమార్, సునీల్ కుమార్, తాతబాబు, సుధీర్ రాజు, సురేష్, విశ్వేశ్వరావు, రత్నాకర్, చిట్టిబాబు, శరత్ తదితరులు పాల్గొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# పెన్షన్లను అందజేసిన మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు





**అక్షర విజేత చిలకలూరిపేట :**పట్టణంలోని మంగళవారం 23,25 వార్డుల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్ద కు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసి లబ్ధిదారులు పడుతు న్నటువంటి ఇబ్బందులు వారి యోగక్షేమాలు గురించి తెలుసుకున్నారు. కాలనీలో త్రాగునీటి ఇబ్బందులు, పారిశుధ్య పనుల నిర్వహణ గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు,స్థానికులు నీటి సరఫరా సమస్యను కమిషనర్ దృష్టికి తేవడంతో ఇటీవల పైపు లైన్ మరమ్మతుల కారణంగా మంచినీటి సరఫరా లో 4,నుంచి 5 రోజులు ప్రజలకు అసౌకర్యం కలిగిందని, ఎక్కడైనా గానీ పైపు లైన్ల మరమ్మతులు పూర్తి అయిన వెంటనే యధావిధిగా మంచి నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు,ఎక్కడైనా గానీ పైప్ లైన్ లీకులు ఏర్పడినట్లయితే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలనపై నవోదయం.2.0. కార్యక్రమం.

**చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్..**



**అక్షరవిజేత., చింతలపూడి:-**చింతలపూడి మార్కెట్ యార్డ్ నందు నాలుగు మండలాల ఎక్సైజ్ పోలీస్,ఎంపీడీవో తహసీల్దార్, సచివాలయ మహిళా పోలీసులు,వ్యాపారస్తులతో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలోని ఎక్కడ సారా కనపడకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. సారా తయారీకి ఎవరైనా బెల్లం అమ్మిన వారిపై కూడా కఠినచర్యలు తప్పవని అన్నారు.యువకులను మత్తు పదార్థాలు అలవాటు కానివ్వకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉందని ఎమ్మెల్యే అన్నారు.

# మానవత్వం చాటి చూపిన శ్రీ వీరేశ్వర పెయింటింగ్ యూనియన్

**అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం**

**అక్షర విజేత ముమ్మిడివరం :**ఇటీ వల వివిధ కారణాలతో మృతి చెంది ఇంటి పెద్ద దిక్కు కోల్పో యిన కుటుంబాలకు అండగా నిలిచింది. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకుంది.మన యూనియన్ సభ్యులు ఐనటువంటి పంపానీ నాగేశ్వరావు కరోనా టైమ్‌లో కాలం చేసివు న్నారు.వారి కుటుంబానికి సం ఘం తరుపున 5వేలు రూపా యలు ఇవ్వటం జరిగింది.. అలాగే మన యూనియన్ సభ్యులు ఐనటువంటి కముజు నాగేశ్వరావు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మరణించడం జరిగింది. ఆయ నకు భార్య ఇద్దరు కుమా ర్తెలు. తల్లి మెంటల్లి రిటైర్డ్ ఐనా ఒక చెల్లి వున్నారు. కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్నటువంటి ఆయన లేకపోవడం ఆ కుటుంబానికి ఎంతో తీరని లోటు.మరి ఆ కుటుంబానికి మన సంఘం తరుపున 15000రూపాయలు ఇవ్వటం జరిగింది.మరి కొత్త సంఘాలు ఎన్ని ఏర్పాటు ఐనప్పటికి మన వీరేశ్వర పెయింటింగ్ యూనియ న్ సంఘం ఎప్పటికి ముందు ఉంటు ఇప్పటికి సుమారు 8 కుటుంబాలకు సాయం అందించ టం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కాంద్రేగులవెంకటరమణ.వైస్ ప్రెసిడెంట్ దుగ్గుదుర్తి వెంకటేష్,సెక్రటరీ చింతకింద రామకృష్ణ జాయింట్ సెక్రటరీ లంక చిన్న, కోశాధికారి గుత్తుల నాగేంద్ర,సంఘ మెంబర్లు పాల్గొన్నారు.ఈ విధంగా యూనియన్ లో వున్నా ప్రతి సభ్యుడు క్రమం తప్పకుండ ప్రతి నెల మీటింగ్ హాజరు అయ్యి సంఘాన్ని విజయపదం లో నడిపిస్తూ ముందుకు తీకెళ్ళావాలిసిందిగా కోరుచున్నాము.



# శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సేవా తత్పరులకు సత్కారం...

**అక్షరవిజేత,భీమవరం:** విశ్వవాసు నామ సంవత్సర ఉగాది వేడుకలు పురస్కరిం చుకొని శ్రీ విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం చెందిన ఎంతో మంది విద్యార్థులను బాడీ బిల్డింగ్ వైపు నందు శిక్షణఇచ్చి ఎంతో మంది విద్యార్థుల భవి ష్యత్తుకు బంగారు బాట వేసిన సేవాతత్పరులు జిమ్ ఫిట్నెస్ ట్రైనర్ ముదిగి గణేష్ (చిన్న) మరియు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్ శ్రీ విజ్ఞాన వేదిక సేవాతత్పరులు చెరుకువాడ రంగసాయి అధ్యక్షతన ఘనంగా సత్కరించారు అనంతరం శ్రీ విజ్ఞాన వేదిక ఉగాది పురస్కార జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలోటిడిపి రాజ్యసభ మాజీఎంపీతోటసీతారామలక్ష్మి, ఏఎస్ఎన్ బ్లడ్ బ్యాంక్ ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు



# జివిఎంసి 90వ వార్డులో ఎన్టీఆర్ భరోషా పెంక్షన్లు పంపిణీ



**అక్షర విజేత గోపాలపట్నం::** గ్రేటర్ విశాఖ పరిది 90వ వార్డులో ఎన్టీఆర్ భరోషా పెంక్షన్లు మంగళవారం ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిచటమె కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు, పెంక్షన్లు అందని అర్హులైన వారు ఎవరైనా ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు, కార్యక్రమంలో మోర్య సింహ, వార్డు కార్పోరేటర్ బొమ్మిడి రమణ,నరవ అనూష, యలమంచిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జర్మన్ యువతిపై హైదరాబాద్ లో దారుణం.. అసలేం జరిగింది



**శంషాబాద్:**సోమవారం రాత్రి శంషాబాద్ విమానాౖ శయానికి వెళ్తుండగా.. 25 ఏళ్ల జర్మన్ యువతిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచారం చేసిన ఘటన తాజాగా తెరపైకి వచ్చింది! ఈ ఘటన రాచకొండ పోలీస్ కమీషనరేట్ లోని పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిపల్లిలో జరిగింది. ఈ సమయంలో పోలీసులు ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.అవును... హైదరాబాద్ నగర శివార్లలోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. తన స్నేహితుడిని కలిసేందుకు జర్మనీ నుంచి హైదరాబాద్ వచ్చి, తిరిగి విమానాశ్రయానికి వెళ్తున్న యువతిపై కారు డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు! అనంతరం ఆమె 100కు డయల్ చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు.వివరాల్లోకి వెళ్తే... హైదరాబాద్ కు చెందిన యువకుడు ఒకరు జర్మనీలో చదువుకున్నాడు. ఈ సమయంలో అతడిని కలిసేందుకు వారం రోజుల క్రితం జర్మనీకి చెందిన యువతి హైదరాబాద్ కు వచ్చింది. ఈ క్రమంలో సోమవారం స్నేహితులను పలు ప్రాంతాలు సందర్శించి, సరదాగా గడిపి.. ఒక్కొక్కరినీ వారి వారి గమ్యస్థానాల వద్ద డ్రాప్ చేసింది.అనంతరం.. ఎయిర్ పోర్టుకు వెళ్తుండగా.. కారు డ్రైవర్ ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు! అనంతరం ఆమెను మామిడిపల్లి వద్దే కారు దింపి అక్కడ నుంచి పారిపోయాడు. ఈ సమయంలో బాధిత యువతి 100 కు డయల్ చేయడం ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చింది. దీంతో... వెంటనే స్పందించిన పోలీసులు రంగంలోకి దిగారు.ఈ సమయంలో ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే బాధిత యువతి చెప్పిన ఆధారాల ప్రకారం ఓ నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని వారు వెల్లడించారు. మరోపక్క వైద్య పరీక్షల నిమిత్తం ఆమెను ఆస్పత్రికి తరలించారు!

# డేంజరస్..ఈ జంతువు విషానికి విరుగుడే లేదు



**హైదరాబాద్ :**ప్రపంచంలో అనేక రకాల జంతువులు ఉన్నాయి. కొన్ని నడుస్తాయి, కొన్ని పరిగె దతా యి, కొన్ని భూమి మీద పాకు తాయి..మరికొన్ని నీటిలో కనిపిస్తాయి. అదేవి ధంగా, కొన్ని జంతువులు విషపూరితమైనవి, మరికొన్ని కాస్త తక్కువ విషపూరితమైనవి. వీటిలో పాముల జాతి అత్యంత విషపూరితమైనదిగా చెబుతు ంటారు. ప్రత్యేకించి కింగ్ కోబ్రాను అత్యంత ప్రమాదకరమైన పాముగా భావిస్తారు. కింగ్ కోబ్రా ఎవరినైనా కాటు వేస్తే, అరగంటలో యాంటీ వీనమ్ ఇవ్వకపోతే వారి మరణం ఖాయం. కానీ ప్రపంచంలో కింగ్ కోబ్రా కంటే కూడా విషపూరితమైన ఒక జంతువు ఉంది. దాని విషం ఒక చుక్క శరీరంలోకి వెళ్ళినా నిమిషాల్లోనే మరణం తప్పదు. దాని గురించి ఇప్పుడు తెలుసుకుందాం.అత్యంత విషపూరితమైన జీవి ఏది?ప్రపంచంలో అత్యంత విషపూరితమైన జంతువు పాము కాదు, ఒక నత్త. వినడానికి ఆశ్చర్యంగా ఉంది కదూ. అవును, మీరు చదువుతున్నది నిజమే. సముద్రంలో నివసించే ఈ జీవి పేరు జియోగ్రఫీ కోన్ స్నెయిల్, అంటే కోనస్ జియోగ్రాఫస్. దీనినే ప్రపంచంలో అత్యంత విషపూరితమైన జంతువుగా పిలుస్తారు. ఒక పెద్ద తేలు తన ఆహారాన్ని చంపడానికి ఎంత విషాన్ని ఉపయోగిస్తుందో, దానిలో పదో వంతు విషంతోనే కోనస్ జియోగ్రాఫస్ తన ఆహారాన్ని చంపేస్తుందని చెబుతారు. ఈ సముద్ర జీవి ఇండో-పసిఫిక్ మహాసముద్రంలోని రాళ్ల మీద కనిపిస్తుంది. నివేదికల ప్రకారం, ఇది చాలా అరుదుగా కనిపిస్తుంది. సముద్రంలో చాలా లోతులో జీవిస్తుంది.దీనికి విరుగుడు ఇప్పటి వరకు లేదుకోనస్ జియోగ్రాఫస్ ఇప్పటివరకు తన విషంతో 30 మందికి పైగా ప్రాణాలు తీసింది. వాస్తవానికి వీరందరూ సముద్రంలో చాలా లోతుకు వెళ్లిన 30 మంది డైవర్లు, ఇది నివసించే ప్రదేశానికి వారు వెళ్లారు. అందుకే దాని విష ప్రభావానికి గురై మరణించారు. ఇది ఎంత విషపూరితమైన, ప్రమాదకరమైన జీవి అంటే, వైద్యులు, శాస్త్రవేత్తలు ఇప్పటివరకు దాని విషానికి విరుగుడు కనుగొనలేకపోయారు. ఒకసారి పొరపాటున ఎవరైనా ఈ విషంతో సంబంధంలోకి వస్తే, వారి ప్రాణాలు కాపాడుకోవడం అసాధ్యం. నిమిషాల్లో వారి మరణం ఖాయం.

# కొడాలి నాని ఆరోగ్య పరిస్థితిపై కీలక సమాచారం

**ముంబై :**తీవ్ర అనారోగ్యంతో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నానీని కుటుంబ సభ్యులు ప్రత్యేక విమానంలో ముంబైకి తరలించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి ఆయన అనారోగ్యంతో ఐదు రోజుల క్రితం హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. ఈ సమయంలో మెరుగైన వైద్య చికిత్స కోసం ఆయనను ముంబైకి తరలించారు. ఈ సమయంలో ఆయన ఆరోగ్యంపై కీలక సమాచారం తెరపైకి వచ్చింది.అవును... గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతున్న కొడాలి నానికి ఏఐజీ ఆస్పత్రి వైద్యులు ట్రీట్ మెంట్ చేయగా.. ఆయనకు గుండెలోనూ సమస్య ఉన్నట్లు తేల్చారనే నివేదికలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. గుండెకు సంబంధించి మూడు వాల్వ్ మూసుకుపోయాయని.. వాటికి స్టంట్స్ వేయగడం కానీ, హార్ట్ సర్జరీ చేయడం కానీ చేయాల్సి ఉందని అన్నారు!ఈ సమయంలో ముంబైలోని ఆస్పత్రికి సోమవారం కుటుంబ



సభ్యులు, వైద్యుల పర్యవేక్షణలో తరలించారు. ప్రస్తుతం ఆయన ముంబైలో చికిత్స పొందుతున్నారు. నివేదికల ప్రకారం.. ఆయనకు ఇప్పటికే శస్త్ర చికిత్స జరిగిందని.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు నిర్ధారించారని.. మరికొన్ని రోజులు అక్కడే ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది.ఇటీవల కొడాలి నాని టీమ్ ఎక్స్ లో ఓ పోస్ట్ పెట్టారు. ఇందులో భాగంగా... కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారని... ఆయన క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా... ఆయన ఆరోగ్యం గురించి మీడియాలో వస్తున్న వదంతులను నమ్మకండని తెలిపారు.అయితే.. ఇంతలోనే ఆయనను మెరుగైన చికిత్స కోసమని ముంబైకి తరలించాల్సి రావడంతో అభిమానుల్లోనూ, కార్యకర్తల్లోనూ ఆందోళన నెలకొందని అంటున్నారు. అయితే... తాజా నివేదికల ప్రకారం ఆయనకు హార్ట్ ఆపరేషన్ జరిగిందని.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని అంటున్నారు.

కాగా... వైసీపీలో ఫైర్ బ్రాండ్ గా పేరున్న కొడాలి నాని.. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. ఇక 2004 నుంచి గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ, వైసీపీ తరుపున వరుసగా నాలుగు సా ర్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే.. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు.

# ప్రభుత్వ ఉద్యోగం రాలేదని



**కరీంనగర్:** కథలాపూర్ మండల కేంద్రంలో విషాద ఘటన చోటు చేసుకుంది. సోమవారం ఉదయం ఆకుల శృతి(27) సోమవారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శృతి ఎంకాం పూర్తి చేసింది. పోటీ పరీక్షల కోసం ప్రిపేరవుతోంది.ఇటీవలే గ్రూప్1, 2 పరీక్ష రాసినా మంచి ర్యాంక్ రాలేదు. మరోవైపు, శృతి తండ్రి అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు.శృతి కూడా ఏడాది కాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. చికిత్స చేయించుకుందామంటే ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ నేపథ్యంతో తీవ్ర మనస్తాపానికి గురైన శృతి ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. శృతి తల్లి రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో మహిళపై గ్యాంగ్‌రేప్..నాగర్‌కర్నూల్ జిల్లాలో దైవదర్శనానికి వచ్చిన భక్తురాలిని మూడు గంటలపాటు హింసించి.. సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటనకు సంబంధించిన వివరాలను మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ వెల్లడించారు.

# దేవినేని ఉమా...మౌనానికి అర్ధమేంటామ్మా



**క్రిష్ణా జిల్లా :**దేవినేని ఉమా మహేశ్వరరావు. క్రిష్ణా జిల్లాకు చెందిన కీలక నేత. టీడీపీలో సీనియర్ మోస్ట్ లీడర్. డైనమిక్ నేచర్ ఉన్న వారు. అనేక సార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలిచి వచ్చారు. అయితే 2014 నుంచి 2019 మధ్యలో ఆయన కీలకమైన జల వనరుల శాఖను చేపట్టారు. ఆయన మంత్రిగా ఉండగానే పోలవరం ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఒక విధంగా పోలవరం విషయంలో ఉమా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు అనే చెప్పాలి.ఆయన టీడీపీలో బలమైన వాయిస్. పార్టీ మీద చంద్రబాబు మీద ఈగ కూడా వాలనిచ్చేవారు కాదు. వైసీపీని తనదైన పదునైన మాటలతో చీల్చి చెండాడే వారు. ఇక విపక్షంలోకి వచ్చాక కూడా ఉమా సౌండ్ ఏమీ తగ్గలేదు. ఆయన వైసీపీ మంత్రులుగా ఉన్న కొడాలి నాని పేర్ని నాని మీద సెటైర్లు పేల్చుతూ నిత్యం వార్తలలో నిలిచిన వ్యక్తి.

ఇక ఆయన 2019 ఎన్నికల్లో మైలవరం నుంచి పోటీ చేసి వైసీపీ నేత వసంత క్రిష్ణ ప్రసాద్ చేతిలో ఓటమి పాలు అయ్యారు అయిదేళ్ల పాటు వైసీపీలో ఉన్న వసంత క్రిష్ణ ప్రసాద్ సరిగ్గా ఎన్నికలకు ముందు టీడీపీ తీర్ధం పుచ్చుకున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఆయన మైలవరం సీటు అందుకున్నారు. దాంతో త్యాగం చేయడం ఉమాకు తప్పింది కాదు.ఆ సమయంలో టీడీపీ అధినాయకత్వం ఆయనకు ఒక భారీ హామీ ఇచ్చిందని ప్రచారం సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే వచ్చే ఎమ్మెల్సీ ఖాళీలలో ఒక దానికి ఉమాకు ఇస్తామని స్పష్టం చేశారని చెప్పుకున్నారు. ఈ హామీతోనే ఉమా శాంతించి మైలవరంలో క్రిష్ణ ప్రసాద్ గెలుపు కోసం కృషి చేశారు అని అంటారు.ఇక ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికి ఎనిమిది ఎమ్మెల్సీ ఖాళీలను భర్తీ చేశారు. అలాగే మూడు రాజ్యసభ సీట్లకు ఖాళీలను భర్తీ చేశారు. కానీ ఎక్కడా ఉమా పేరు పరిశీలనలోకి తీసుకోలేదు. దాంతో ఆయన వర్గీయులు పూర్తి అసంతృప్తితో ఉన్నారని అంటున్నారు. ఉమా అయితే పెద్దల సభలో సీటు కచ్చితంగా దక్కుతుందని ఆశించారని అంటారు.అది దక్కకపోవడంతో పాటు 2027 దాకా మళ్ళీ మండలిలో ఖాళీలు లేకపోవడంతో ఉమా వర్గం డీలా పడిందని అంటున్నారు ఇక దేవినేని ఉమా అయితే ఈ మధ్య అంతా ఫుల్ సైలెంట్ గా ఉంటున్నారు అని అంటున్నారు. ఆయన ఎక్కడ ఉన్నారన్నది కూడా తెలియదు అని అంటున్నారు. ఆయన హైదరాబాద్ కే పరిమితం అయ్యారని ఏపీ వైపు చూడడం మానేశారని కూడా ప్రచారం సాగుతోంది.ఇక టీడీపీ ఆఫీసు వైపు కూడా చూడటం లేదని అంటున్నారు. తాజాగా చంద్రబాబు పోలవరం ప్రాంతాన్ని సందర్శించారు. బాబు వెంట ఎపుడూ కనిపించే ఉమా ఈసారి రాకపోవడం మీద కూడా చర్చ సాగింది. మాజీ జలవనరుల శాఖ మంత్రిగా ఉమా ఉండాల్సిన నేపథ్యంలో ఆయన గైర్ హాజరు కావడం మీడియాకు కూడా ఒక న్యూస్ అయింది అని అంటున్నారు.ఈ మొత్తం పరిణామాలను చూస్తున్న వారు మాత్రం దేవినేని ఉమా తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని అంటున్నారు. కేవలం హైకమాండ్ మాట మేరకే ఆయన మైలవరం టికెట్ ని త్యాగం చేసి రాజకీయంగా తన ప్రత్యర్ధి అయిన వసంత క్రిష్ణ ప్రసాద్ గెలుపునకు కృషి చేశారని అంటున్నారు. ఇపుడు సీటూ లేకుండా పోయింది. హామీ ఏమవుతుందో తెలియదు అని అనుచరులు అంటున్నారు. మరి దేవినేని ఉమా భవిష్యత్తు ఏమిటి అన్న చర్చ సాగుతోంది.ఆరు పదుల వయసులో ఉన్న ఉమా రాజకీయంగా చూస్తే సీనియర్ గానే ఉన్నారు. టీడీపీ ప్రస్తుతం కొత్త ఫిలాసఫీని ఫాలో అవుతోంది. దాని ప్రకారం చూస్తే సీనియర్లకు కేవలం గౌరవం మాత్రమే దక్కుతుంది అని అంటున్నారు. పదవుల విషయంలో కొత్త వారికే చాన్స్ అన్నది ఆచరణలో చూపుతున్నారు. అదే కనుక ఉమా విషయంలోనూ అప్లై అయితే ఆయన మాజీ మంత్రిగానే మిగిలిపోతారా అన్న చర్చ కూడా సాగుతోంది.

# కోటీశ్వరుడి 140 కి.మీ.ల పాదయాత్ర కథ

**గుజరాత్ :**భారతదేశంలో అత్యంత సంపన్నమైన కుటుంబాల్లో ఒకటి అంబానీ ఫ్యామిలీ. వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. అయితే ఈసారి ఆయన ఒక అనూహ్యమైన విషయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఎండకన్నెరుగని జీవితాన్ని గడిపే అనంత్ అంబానీ ఇప్పుడు ఏకంగా 140 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేస్తున్నారు. గుజరాత్‌లోని జామ్ నగర్ నుంచి ప్రఖ్యాత కృష్ణ క్షేత్రం ద్వారకకు ఆయన కాలినడకన ప్రయాణిస్తున్నారు. ఈ పాదయాత్రకు సంబంధించిన విషయాలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఒకవైపు ఆయన చేస్తున్న ఈ సాహసానికి అందరూ ఆశ్చర్యపోతుంటే.. మరోవైపు ఎందుకు ఆయన ఇంత కష్టమైన ప్రయాణాన్ని ఎంచుకు న్నారనే ప్రశ్న అందరి మనస్సుల్లో మెదులుతోంది.అనంత్ అంబానీ పాదయాత్ర సాఫీగా సాగేందుకు ప్రభుత్వం కూడా తగిన ఏర్పాట్లు చేసింది. జనాలు రద్దీగా ఉండే సమయాల్లో ఆయన నడవడం లేదు. కేవలం రాత్రి 11 గంటల తర్వాత నుంచి ఉదయం 6 గంటల వరకు మాత్రమే ఆయన పాదయాత్ర చేస్తున్నారు. దీనికి ముఖ్య కారణం ఆయన వ్యక్తిగత భద్రతను కాపాడటం.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటం. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అనంత్ అంబానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన యాత్రను కొనసాగిస్తున్నారు.-ఎందుకీ పాదయాత్ర? అసలు కారణం ఇదే!అయితే అనంత్ అంబానీ ఈ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారనే విషయంపై చాలా మందికి స్పష్టత లేదు. కానీ ఇప్పుడు దీనికి సంబంధించిన అసలు కారణం బయటకొచ్చింది. ఈ నెల 10న అనంత్ అంబానీ తన 30వ పుట్టినరోజును జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన ద్వారక చేరుకుని అక్కడి కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేయాలని



నిర్ణయించుకున్నారు. అందుకే ఆయన జామ్ నగర్ నుంచి ద్వారక వరకు 140 కిలోమీటర్ల దూరాన్ని కాలినడకన చేరుకునే ప్రయత్నం చేస్తున్నారు.-అనంత్ అంబానీ గురించి కొన్ని విశేషాలు..అనంత్ అంబానీ గురించి కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఆయన ముఖేష్ అంబానీ కుమారుడు. ప్రస్తుతం జియోతో సహా రిలయెన్స్‌కు చెందిన పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల ఆయన దేశంలోనే అత్యంత ఖరీదైన వివాహం ద్వారా సెన్సేషన్ అయ్యారు. అంతేకాదు ప్రధాని నరేంద్ర మోదీని తన ప్రైవేట్ జూ 'వంతార'కు ఆహ్వానించి ఆయనతో ఒక రోజంతా గడిపారు. ఇప్పుడు తన పాదయాత్రతో మరోసారి వార్తల్లో నిలిచారు.-ద్వారకలో పుట్టినరోజు వేడుకలు..అనంత్ అంబానీకి జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉంది. ఇంత భద్రత ఉన్న వ్యక్తులు సాధారణంగా రాజకీయ పాదయాత్రలు చేస్తుంటారు. కానీ అనంత్ అంబానీ రాజకీయ నాయకుడు కాదు. ఆయన చేస్తున్నది ఒక ఆధ్యాత్మిక పాదయాత్ర. తన 30వ పుట్టినరోజు నాటికి ద్వారక చేరుకోవాలనే సంకల్పంతో ఆయన ఈ యాత్రను ప్రారంభించారు. ఏప్రిల్ 10న ఆయన పుట్టినరోజు కావ దంతో ఆ రోజు ద్వారకలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.-రాత్రిపూట మాత్రమే యాత్ర.. ఎందుకంటే?మార్చి 27న అనంత్ అంబానీ తన పాదయాత్రను ప్రారంభించారు. జామ్ నగర్ నుంచి ద్వారకకు ఉన్న 140 కిలోమీటర్ల దూరాన్ని ఆయన రోజుకు 15 నుంచి 20 కిలోమీటర్ల మేర నడుస్తున్నారు. జడ్ ప్లస్ భద్రత ఉన్న వ్యక్తి రోడ్డుపైకి వచ్చి యాత్ర చేస్తే ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉంది. ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకే ఆయన రాత్రి సమయంలో మాత్రమే యాత్ర చేస్తున్నారు. తెల్లవారుజామున తన యాత్రను ముగించి పగటిపూట విశ్రాంతి తీసుకుంటున్నారు.-మందీమార్బలం.. భద్రతా సిబ్బందితో కలిసి..అనంత్ అంబానీ వెంట దాదాపు 100 మంది సిబ్బంది ఈ యాత్రలో పాల్గొంటున్నారు. వారిలో కొందరు ఆయనకు కావాల్సిన ఏర్పాట్లు చూసుకుంటుంటే.. మరికొందరు వాహనాల్లో ఆయన్ను అనుసరిస్తున్నారు. ఇంకొందరు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది. దారి పొడవునా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీరంతా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.-భార్య కూడా ద్వారకకు..ఏప్రిల్ 8 నాటికి అనంత్ అంబానీ భార్య రాధికా మర్చంట్ కూడా ద్వారక చేరుకుంటారు. ఆ తర్వాత ఒకట్రెండు రోజుల్లో అనంత్ అంబానీ కూడా పాదయాత్ర ద్వారా అక్కడికి చేరుకుంటారు. ఏప్రిల్ 10న అనంత్ అంబానీ పుట్టినరోజు సందర్భంగా ఇద్దరూ కలిసి ద్వారకలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అధిక బరువు సమస్య, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ అనంత్ అంబానీ ప్రతిరోజూ 10 నుంచి 15 కిలోమీటర్లు నడుస్తుండటం నిజంగా ఆశ్చర్యకరమని నెటిజన్లు అంటున్నారు. ఆయన సంకల్ప శక్తికి అందరూ హ్యాట్సాఫ్ చెబుతున్నారు. మొత్తానికి అనంత్ అంబానీ తన 30వ పుట్టినరోజును ద్వారకలో జరుపుకోవాలనే తపనతో చేస్తున్న ఈ పాదయాత్ర ఇప్పుడు దేశవ్యాప్తంగా ఒక ఆసక్తికరమైన అంశంగా మారింది.

# 'దీపక్ తాట తీయరా?'... పవన్ కు వైసీపీ మహిళా నేతల ప్రశ్నలు



**రాజమండ్రి:**రాజమండ్రి బొల్లినేని ఆస్పత్రిలో ఆత్మహత్యకు పాల్పడి, అక్కడే చికిత్స తీసుకుంటున్న బాధితురాలి కుటుంబాన్ని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఆ పార్టీ అధికార ప్రతినిధి శ్యామల, మాజీ ఎంపీ భరత్ లు పరామర్శించారు! ఈ సందర్భంగా కీలక డిమాండ్ ను తెరపైకి తెస్తూ.. ప్రభుత్వం పైనా, డిప్యూటీ సీఎం పవన్ పైనా సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... రాజమండ్రి బొల్లినేని ఆస్పత్రిలో ఆత్మహత్యకు పాల్పడి, అక్కడే చికిత్స తీసుకుంటున్న బాధితురాలి కుటుంబాన్ని వైసీపీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్సీ వరుదు కల్యాణి... ఆస్పత్రి బెడ్ పై అచేతనంగా పడి ఉన్న బాధితురాలిని చూస్తే కడుపు తరుక్కుపోతుందని.. ఆ తల్లితండ్రులకు 12 ఏళ్ల తర్వాత పుట్టిన బిడ్డ ఆమె అని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె సూసైడ్ నోట్ చదవడం జరిగిందని తెలిపారు. ఈ సమయంలో.. కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం గా పనిచేస్తున్న దీపక్ అనే వ్యక్తి ఆమెను మోసం చేసి, బ్లాక్ మెయిల్ చేయడం జరిగిందని.. ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని.. ఈ విషయాలను బాధిత యువతి సూసైడ్ నోట్ లో ప్రస్తావించడం జరిగిందని తెలిపారు.

ఇంతటి ఘోరం జరిగితే విద్యార్థి సంఘాలు ధర్నాలు చేస్తే, మాజీ ఎంపీ మార్గాని భరత్ స్పందించి మాట్లాడితే.. అప్పుడు ప్రభుత్వంలో చలనం వచ్చి కేసు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ఘటన జరిగిన సమయంలోని సీసీ టీవీ ఫుటేజ్ ని తల్లితండ్రులకు ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు.సీఎం ఉన్నారు, డిప్యూటీ సీఎం ఉన్నారు.. హోంమంత్రిగా ఓ మహిళ ఉన్నప్పటికీ.. ఘటన జరిగి 10 రోజులు అవుతున్నా వారి నుంచి స్పందన రావడం లేదని.. పోలవరం వరకూ వచ్చిన సీఎం చంద్రబాబు, అక్కడికి సమీపంలోనే ఉన్న బాధిత కుటుంబాని పరామర్శించడానికి రాలేదని విమర్శించారు.ఇక డిప్యూటీ సీఎం నియోజకవర్గం పక్కనే ఉందని.. మహిళలను ఎవరైనా వేదిస్తే తాట తీస్తానని చెప్పిన ఆయన ఇప్పుడు ఎక్కడున్నారని వరుదు కల్యాణి ప్రశ్నించారు. ఈ సందర్భంగా బాధిత మహిళను ఎంతో దారుణంగా వేధించిన దీపక్ అనే వ్యక్తి తాట పవన్ కల్యాణ్ తీయరా అని అడిగారు.ఇదే హాస్పటల్ లో ఆమె ఆత్మహత్యకు పాల్పడితే.. అదే ఆస్పత్రిలో ఆమెకు ట్రీట్ మెంట్ జరుగుతుంటే ఆమెకు ఏమి న్యాయం జరుగుతుందని వైసీపీ మహిళా నేత ప్రశ్నించారు. ఈ ఘటనపై సిట్ వేసి దర్యాప్తు జరపాలని.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడతామని తెలిపారు.ఇదే సమయంలో... బాధిత కుటుంబం తల్లడిల్లిపోతున్న సమయంలో, సహాయంగా ఉండాల్సిన ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల అన్నారు. మహిళలను న్యాయం జరిగితే ఊరుకోమన్న పవన్ ఇప్పుడు ఎక్కడున్నారని ఆమె ప్రశ్నించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించే ఏర్పాటు చేయాలని.. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాలని ఆమె డిమాండ్ చేశారు.ఇదే క్రమంలో... బాధితురాలిని దారుణంగా హింసించిన దీపక్ ను శిక్షించాలని.. అధికార టీడీపీకి అతడు సన్నిహితుడు కావడంతోనే ప్రభుత్వం ఏ రకమైన చర్యలూ తీసుకోవడం లేదని రాజమండ్రి మాజీ ఎంపీ భారత్ మండిపడ్డారు. బాధిత యువతి తనకు తానుగా ఇంజక్షన్ చేసుకోలేదని.. ఆమెకు ఇంజక్షన్ ఎవరు చేశారో ఆస్పత్రి వర్గాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రేమించి.. పెళ్లంటే చంపేశాడు శవంతో 105 కి.మీ. జర్నీ

**విశాఖ :**ఈ దుర్మార్గ ప్రేమికుడి గురించి తెలిస్తే.. ఇలాంటోడు కూడా ఉంటాడా? అనిపిస్తుంది. అంతేకాదు.. ఎంత స్నేహమైతే మాత్రం దారుణ నేరం చేసిన తర్వాత తప్పించేందుకు సాయం చేసిన ఇద్దరు స్నేహితుల వైనం ఆందోళనకు గురి చేస్తుంది. ప్రేమించిన పాపానికి ప్రాణాలు తీసేసిన ఈ సైకో ప్రేమికుడు.. చంపేసిన తర్వాత ఆ కేసు నుంచి తప్పించుకోవటానికి చేసిన ప్రయత్నాల గురించి తెలిస్తే.. ఇలాంటి స్టోరీలు సినిమాల్లో మాత్రమే కనిపిస్తాయి కదా? అనుకోకుండా ఉండలేం. అసలేం జరిగిందంటే.విశాఖ జిల్లా సాలూరు మండలానికి చెందిన 20 ఏళ్ల ఐశ్వర్య ఒక వస్త్రదుకాణంలో పని చేస్తుంది. ఆమెకు రాంబాబు అనే యువకుడితో పరిచయమైంది. అతనికి అప్పటికే



పెళ్లైంది. కానీ.. ఈ విషయం ఐశ్వర్యకు తెలీదు. అతను ఆసుపత్రులకు ఆక్సిజన్ సిలిండర్లు సప్లై చేస్తుంటాడు. రాంబాబుతో పరిచయం ప్రేమగా మారింది. కొంతకాలంగా సాగుతున్న ప్రేమకు పెళ్లితో శుభం కార్డు వేయాలని అడిగేది. అతను ఆ ప్రస్తావనను తప్పించేవాడు. ఇదిలా ఉంటే.. ఈ ఇద్దరు సొంతూరుకు రావటం..తిరిగి వైజాగ్ కు వెళ్లేందుకు బండి మీద కలిసి వెళ్లాలని ప్లాన్ చేశారు. అరిలోవ సమీపంలో వీరి మధ్య మళ్లీ పెళ్లి ప్రస్తావన వచ్చింది. దీనిపై ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఐశ్వర్య గొంతుకు తాడు బిగించిన రాంబాబు ఆమెను చంపేశాడు.ఒక స్నేహితుడు సాయంతో టూవీలర్ మీద రాత్రివేళలో సాలూరుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. బండి మీద ఆమెను మధ్యలో కూర్చోబెట్టి ముఖానికి చున్నీ కట్టేశారు. నేషనల్ హైవే మీద చీపురువలసకు తీసుకొచ్చారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com